ప్రమోషన్‌లు వద్దా..?

● సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు స్పందన కరువు



వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు

8

ఇంకా రాలేదేం..?

బదిలీ ఉత్తర్వుల కోసం స్కూల్ అసిస్టెంట్ల నిరీక్షణ

అర్ధరాత్రి వరకూ జారీకాని ఉత్తర్వులు

కోరుకున్న చోటు దక్కుతుందో.. లేదోనని గుబులు

బదిలీలకు దరఖాస్తు చేసినవారు 4,589 మంది

8

షైనింగ్ స్టార్స్ 222 మంది

టెన్త్‌లో 187, ఇంటర్‌లో 35 మంది ప్రతిభావంతులు

9న ఆర్ట్స్ కాలేజీలో సత్కారం..

రూ.20 వేల బహుమతి

8

నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత

పంపనూరు నగరవనంలో ఘనంగా వనమహోత్సవం





మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్, మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం న్యూటౌన్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నాటిన ప్రతి మొక్కను పరిరక్షించుకోవాలనీ, అప్పుడే పర్యావరణాన్ని కాపాడుకోగలమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు సెక్షన్‌లోని పంపనూరు వద్దగల నగరవనంలో వనమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ వినోద్ కుమార్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ యశోదాబాయి హాజరై, మొక్కలు నాటారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో తాను మంత్రి హోదాలో నగరవనం అభివృద్ధికి సహకారం అందించానన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి అటకెక్కించారన్నారు. ప్రస్తుతం నగరవనం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో 3 లక్షలకుపైబడి మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యం విధించిందన్నారు. పంపనూరు నగర వనంలోనే 400దాకా మొక్కలు నాటుతున్నామన్నారు. వీటిని సిబ్బంది బాధ్యతగా సంరక్షించాలన్నారు. అనంతరం మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిద్దాం

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినపుడే మానవ మనుగడ సాధ్యమని కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ యశోదాబాయి పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. క్లాత్, జూట్ బ్యాగ్స్‌కు అలవాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2027 నాటికి అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచేలా చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే వనమహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరి, జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, డ్వామా పీడీ సలీంబాషా, తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలక్ష్మి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం టౌన్, జూన్5(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో మెగా డీఎస్సీపై అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుంచి నిర్వహించనున్న మెగా డీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతిపరీక్షాకేంద్రానికి ఒక డిప్యూటీ కలెక్టర్ చొప్పున ఏడుగురిని ఇన్‌చార్జిలుగా నియమించామన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో అభ్యర్థులు ఇబ్బందిపడకుండా బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీకి సూచించారు. సమావేశంలో డీఆర్వో మలోల, డీఎస్పీ వెంకటేశులు, డీఈఓ ప్రసాద్‌బాబు, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు.

దొడ్డిదారి స్పౌజ్ పాయింట్ల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ బదిలీల్లో దొడ్డిదారిలో స్పౌజ్ ఉపయోగించిన ఓ టీచర్ పాయింట్లను అధికారులు తొలగించారు. స్కూల్ అసిస్టెంట్ (హిందీ) భర్త గతనెల 31న రిటైరయ్యారు. అయినా ఆమె స్పౌజ్ కింద 5 పాయింట్లు నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేయించుకున్నారు. దీనిపై 'దొడ్డిదారిలో స్పౌజ్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' గురువారం కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు మేల్కొని, ఆ టీచర్ స్పౌజ్ పాయింట్లు తొలగించారు.

బీటెక్ ఫలితాలు విడుదల

8

మరొకరికి కరోనా

జిల్లాలో రెండుకు చేరిన కేసులు

నమ్మండి.. కొత్తవే..!

ఇచ్చి.. పది రోజులే అయింది..

అప్పుడే.. విరిగిపోతున్నాయ్..

నగర పాలక సంస్థలో గోల్‌మాల్

కార్మికులకు నాసిరకం పనిముట్లు

ఇంజనీర్ల పర్యవేక్షణా లోపంపై విమర్శలు



కింది భాగంలో విరిగిపోయిన పుష్‌కార్ట్

అనంతపురం క్రైం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు పది రోజుల క్రితమే పనిముట్లు పంపిణీ చేశారు. పుష్ కార్ట్స్, వీల్‌బారల్స్ అందజేశారు. వాటిని తీసుకుని చెత్త సేకరణకు కార్మికులు వెళ్లారు. అంతే పుటుక్కున విరిగిపోతున్నాయి. పరికరాలు కట్టవుతున్నాయి. దీంతో వాటిని తోస్తున్న కార్మికులు గాయపడుతున్నారు. కొత్తవి, ఇచ్చి పది రోజులే అయింది.. అప్పుడే విరిగిపోవడం ఏంటని కార్మికులు వాపోతున్నారు. పనిముట్లు నాసిరకంగా ఉండడమే ఇందుకు కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి.

బయటపడ్డ డొల్లతనం

నగరపాలక సంస్థలో టెండర్ల ముసుగులో దోపిడీ సాగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతీ టెండర్‌లో ఎంతో కొంత మిగుల్చుకునే పనిలో పడ్డారు. తాజాగా కార్మికులకు పంపిణీ చేసిన పనిముట్లలో నాసిరకం బయటపడింది. పనిముట్లు విరిగిపోయాయని, నాసిరకంగా ఉన్నాయని కార్మికులే చెబుతున్నారు. దీంతో టెండర్ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పది రోజుల క్రితం పంపిణీ చేసిన పనిముట్లలో డొల్లతనం బయటపడింది. ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కుతో నాసిరకం వాటిని పంపిణీ చేసి జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. పనిచేసే కార్మికులకే ఇలాంటివి పంపిణీ చేస్తున్నారంటే... వినియోగించని పరికరాల విషయంలో ఇంకెంతటి గోల్‌మాల్ చేస్తున్నారోనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

రూ.38 లక్షలతో టెండర్

నగర పాలక సంస్థ కార్మికులకు పంపిణీ చేయాల్సిన పనిముట్లకు సంబంధించి మూడు నెలల క్రితం టెండర్ పిలిచారు. పనిముట్లలో పుష్‌కార్ట్స్ ఒక్కొక్కటి రూ.17,500 చొప్పున, వీల్‌బారల్స్ రూ.12,700 చొప్పున రూ.38లక్షల అంచనాతో టెండర్లు నిర్వహించారు. ఐదుగురు కాంట్రాక్టర్లు పోటీ పడ్డారు. అందులో దుర్గప్ప అనే పేరుతో వేసిన కాంట్రాక్టర్‌కు టెండర్ దక్కింది. 115 పుష్‌కార్ట్‌లు, 112 వీల్‌బారల్స్ తెప్పించారు. పది రోజుల క్రితం వాటిని కార్మికులకు పంపిణీ చేశారు. వాటిలో కొన్ని ఇప్పటికే దెబ్బతిన్నాయి. బెంగుళూరు నుంచి వీటిని తెప్పించినట్లు తెలుస్తోంది. పది రోజులు తిరక్కుండానే పనిముట్లు విరిగిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాసిరకం కావడంతోనే అవి విరిగిపోయాయని కార్మికులు చెబుతున్నారు. ఈ టెండర్‌లో ఎవరికి, ఎంత మిగిలిందో కానీ కార్మికులు వాడే పనిముట్లలోనూ గోల్‌మాల్ జరగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పర్యవేక్షణ ఏదీ?

టెండర్ దక్కించుకున్న వారితో అగ్రిమెంట్ చేయించుకుని సంబంధిత సామగ్రి తెప్పించడంతోనే ఇంజనీరింగ్ అధికారులు సరిపెడుతున్నారనే విమర్శలున్నాయి. దీర్ఘకాలంగా కార్మికులు పనిముట్లు లేక పెద్ద పెద్ద సంచులతోనే చెత్తను ట్రాక్టర్లలో వేసే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పనిముట్లకు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నా.. నాణ్యమైనవి అందించలేకపోవడంలో అధికారుల అలసత్వం కనిపిస్తోంది. వాస్తవానికి వాటిలో కొన్ని శాంపిళ్లను పరిశీలించాలి. వాటిని కార్మికులకు చూపించి సరిగా ఉన్నాయని చెప్పాకే వాటిని తెప్పించాలి. ఇక్కడ ఇంజనీర్లు వాటిని పరిశీలించినట్లు లేదు. ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు చూపి ఓకే చేశారట.

విరిగిపోతున్నాయి...

కార్మికులు పనిచేసే సందర్భంలో పుష్‌కార్ట్స్, వీల్‌బారల్స్ విరిగిపోతున్నాయని మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షకార్యదర్శులు గోపాల్, తిరుమలేష్ తెలిపారు. కార్మికులు వాటిని తరలించలేక ఇబ్బందులు పడుతున్నారనీ, నాలుగో సర్కిల్‌లో ఒకరు గాయపడ్డారన్నారు. రెండో సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాల్లో పరికరాలు దెబ్బతిన్నాయనీ, ఇలాంటి వాటితో ఎలా పని చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఇలాంటి వాటిని పంపిణీ చేస్తే ప్రశ్నించగా.. విచారణ చేయిస్తామని పాలకులు, అధికారులు చెప్పుకొచ్చారన్నారు. నేటికీ అలాంటి వాటినే ఇస్తుండడం శోచనీయమన్నారు.

వాహనం బోల్తా పడింది

పుష్‌కార్ట్స్, వీల్‌బారల్స్ తరలిస్తున్న వాహనం బోల్తా పడింది. గత నెలలో ఉరవకొండ సమీపంలో వాహనం బోల్తా పడటంతో కొన్ని దెబ్బతిన్నాయి. వాటిలో 20కిపైగా వాహనాలు మరమ్మతు చేయించడానికి పంపించాం. వాటిని వినియోగించాక ఊడిపోయినపుడే కనిపించాయి. వాటికి కూడా మరమ్మతు చేయిస్తాం. క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు కూడా చేయించాం.

- నరసింహులు, ఈఈ, నగరపాలక సంస్థ

చంపుతామని బెదిరిస్తున్నారు..!

ఎస్పీకి సుధాకర్ నాయుడు ఫిర్యాదు



అనంతపురం క్రైం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు తనను చంపేస్తామని బెదిరించారని టీడీపీ నాయకుడు సుధాకర్‌నాయుడు ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే బావమరిది అశోక్, అనుచరుడు గంగారాం, టమోటా చంటి తదితరులు తనను బెదిరించారని సుధాకర్ నాయుడు ఎస్పీకి వివరించారు. తన భార్యతో కలిసి రెండు రోజుల క్రితం ఆయన ఎస్పీని కలిశారు. ఈ ఫిర్యాదును ఎస్పీ జగదీష్ గురువారం ధ్రువీకరించారు. ఈ వ్యవహారంపై అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావును విచారణాధికారిగా నియమించామని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు సుధాకర్‌నాయుడును డీఎస్పీ గురువారం సాయంత్రం తన కార్యాలయానికి పిలిపించారు. గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో సుధాకర్ నాయుడు డీఎస్పీని కలిశారు. బెదిరింపులకు సంబంధిత ఆధారాల గురించి డీఎస్పీ అడిగినట్లు తెలిసింది. సుధాకర్ నాయుడు డీఎస్పీ కార్యాలయం నుంచి రాత్రి 8.40గంటల సమయంలో బయటకు వచ్చారు. మీడియా ప్రతినిధులు మాట్లాడించే ప్రయత్నం చేశారు. ఆయన స్పందించకుండా కారులో వేగంగా వెళ్లిపోయారు.

జగన్ మోసాలకళ..!

- జలకళ అమలులో మెలికలు..
- అడుగడుగునా అన్నదాతకు దగా
- కొందరి పొలాల్లోనే బోర్లు
- విద్యుత్ కనెక్షన్ భారం రైతులకే..
- మోటార్లు, స్టార్టర్లు మాయం



జలకళ బోరు

మడకశిర రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): తమది రైతు ప్రభుత్వమని మాజీ సీఎం జగన్ గొప్పలు చెప్పుకున్నారు. రైతుల కోసం వైఎస్ఆర్ జలకళ పథకాన్ని తెచ్చారు. పొలాల్లో ఉచితంగా బోర్లు వేయించి, కరెంటు కనెక్షన్లు ఇచ్చి, మోటార్లు, స్టార్టర్లు ఇస్తామన్నారు. అన్నీ ఫ్రీ అన్నారు. చిన్న, సన్నకారు రైతుల్లో ఆశలు రేపారు. దీంతో రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో కొందరికే పథకం వర్తింపజేశారు. కొందరి పొలాల్లోనే బోర్లు వేశారు. మిగతావారికి మొండిచేయి చూపారు. ఆ తరువాత విద్యుత్ కనెక్షన్ వద్దకు వచ్చేసరికి ఉచితం మాట మాయమైంది. విద్యుత్ కనెక్షన్‌కు అధికంగా ఖర్చవుతుందని కొత్త మెలిక పెట్టారు. విద్యుత్ కనెక్షన్ భారం కరువు రైతుపైకే నెట్టారు. దీంతో షాక్ అవడం అన్నదాతల వంతైంది. కొందరు అప్పులు చేసి, విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. మోటారు, స్టార్టర్ ఇవ్వాలంటూ ఆఫీసుల చుట్టూ తిరిగారు. కొన్ని మోటార్లు, స్టార్టర్లు జిల్లాకు వచ్చినా.. పంపిణీ చేయకుండా ఆఫీసుల్లోనే పెట్టుకున్నారు. రైతులకు మాత్రం ఇవ్వలేదు. సార్వత్రిక ఎన్నికల హడావుడిలో వాటిని మాయం చేసి, రైతుకు మోసం పరిపూర్ణం చేశారు.

ఐదేళ్లూ ఎదురుచూపులే..

గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన జలకళ పథకంతో రైతులకు ఒరిగిందేమీ లేదు. ఐదేళ్లూ ఎదురు చూసిన రైతన్నకు నిరాశే మిగిలింది. 2022లో గొప్పలు చెప్పి ఆర్భాటంగా జలకళ పథకం ప్రవేశపెట్టింది. సన్న, చిన్నకారు రైతులకు బోర్లు వేయించి, వాటికి కావలసిన మోటార్లు, స్టార్టర్లు, విద్యుత్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో రైతులు అప్పట్లో సంతోషం (మిగతా 8లో..)

గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష

నార్పల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూగూడు గ్రామంలో త్వరలో జరగబోయే గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలపై గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యాలు, వసతుల గురించి చర్చించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వేసవి శిక్షణా తరగతులు


శిక్షణ పూర్తిచేసుకున్నవారికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): దాస్య సాహితీ ప్రాజెక్టు విశేషాధికారి ఆనందతీర్థాచార్యుల ఆశీర్వాదంతో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా సోమనాథ్‌నగర్ బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ భవనంలో ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ దేవరకొండ కౌసల్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉత్తరాధిమఠం ఆంజనేయస్వామి ఆలయ వేదపండితులు వినోద్‌స్వామి, వీఆర్ఓలు శ్రీధర్, సుబ్రహ్మణ్యం, పంచాంగం సుబ్బలక్ష్మమ్మ, పత్తికొండ విజయమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నేటి, భావితరాలను సనాతన ధర్మం వైపు మళ్లేలా చేస్తాయన్నారు. నేటి, భావి తరాలకు సనాతన ధర్మాన్ని వివరించడమే దాస్య సాహితీ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం మనం ఫౌండేషన్ అధ్యక్షుడు చక్రవర్తి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను శిక్షణలో పాల్గొన్నచిన్నారులకు అందజేశారు.

విత్తన వేరుశనగ పక్కదారి పడితే చర్యలు

- ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక
- పంపనూరులో కలెక్టర్‌తో కలిసి రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ


రైతుకు విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ వినోద్ కుమార్

ఆత్మకూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనగ కాయలు పక్కదారి పడితే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. మండలంలోని పంపనూరు గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో గురువారం కలెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి ఆమె రైతులకు విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల చెన్నే కొత్తపల్లిలో విత్తన వేరుశనగ కాయలను పరిశీలించి చూస్తే ఆ బ్యాగ్‌లో నాలుగురకాల విత్తన కాయలు ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులు నాణ్యతను చూసి విత్తనం తీసుకోవాలన్నారు. నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. జిల్లాకు 50వేల క్వింటాళ్ల విత్తన కాయలు వచ్చాయని, మరిన్ని క్వింటాళ్లు తెప్పించాలని కలెక్టర్‌ను కోరారు. వీటిపై ప్రభుత్వం ఎంతో ఖర్చు భరిస్తోందని, రైతులు ఈవిత్తనకాయల్ని పక్కదారి పట్టించరాదని సూచించారు. పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీఓ కేశవనాయుడు,ఎస్డీసీ రామమోహన్, ఏడీఏ రవికుమార్, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ లక్ష్మానాయక్ ,ఎంపీడీఓ విజయ లక్ష్మి, టీడీపీ మండల ఇన్‌చార్జి బాలాజి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

అనంతపురం న్యూటౌన్: ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో రిజర్వాయర్ నిర్మాణం కోసమని 700 ఎకరాల భూసేకరణ చేశారని, అయితే అందుకు పరిహారం అందించలేదని, అక్కడ రిజర్వాయర్ కూడా నిర్మించలేదని గ్రామ రైతులు పంపనూరులో కలెక్టర్‌కు విన్నవించారు. కాగా బ్యాంకు అధికా రులు ఆన్‌లైన్‌లో మీ భూములు మీ పేరు మీద కనిపించడం లేదని, తీసుకున్న లోను తిరిగి చెల్లించాలిని ఒత్తిడి చేస్తున్నా రన్నారు. ప్రభుత్వ నుంచి పరిహారం అందనందున మా భూ ములు ఆన్‌లైన్‌లో మా పేరుపై పొందుబరిచేలా చూడాలని వారు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడ అక్కడే ఉండటంతో సమస్యను పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.

పండమేరు వంక ప్రాంతం పరిశీలన

రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం సమీపంలో గల పండమేరు వంక ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇందుకు నిధులు కేటాయించాలని కలెక్టర్‌ను, గత శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కొండప్ప, సర్పంచ్ తిరుపాలు, కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గంగలకుంట కిష్టా తదితరులు పాల్గొన్నారు.



కమనీయం.. వేంకటేశ్వరుడి కల్యాణం


ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు


శివశక్తి ఆలయంలో శివపార్వతులు..

అనంతపురం కల్చరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): తపోవనంలోని శ్రీక్షేత్రంలో జిల్లా శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి దశమ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండోరోజు గురువారం నిర్వహించిన వేంకటేశ్వరుడి కల్యాణం కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వేదపండితులు శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం గరుడవాహనంపై నగరోత్సవం జరిపారు. జిల్లా శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు జ్వాలాపురం హరి, ఈఎన్‌వీ రవి, అర్చకుడు రాఘవేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

తపోవనంలోని శివశక్తి సాయి ఆలయంలో లోకకల్యాణం కోసం సాయి ట్రస్టు ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో శివపార్వతుల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణంను జరిపారు. కార్యక్రమంలో సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్, సభ్యుడు రాఘవేంద్ర, ఆలయ ధర్మకర్త శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

నగరంలోని అరవిందనగర్ శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకను పురస్కరిం చుకుని గురువారం ఆలయ ఆవరణలో లక్ష్మీగణపతి హోమంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శివపార్వతుల ఉత్సవమూర్తులకు రుద్రాభిషేకం చేయడంతోపాటు లక్ష్మీగణపతి హోమం, ఆవాహిత మంటప హోమం నిర్వహించి పూర్ణాహుతి గావించారు. శుక్రవారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్య శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ప్రధానార్చకుడు గురుమూర్తి తెలిపారు.

కొల్హాపూర్ మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు


హెచ్చెల్సీ కాలనీలో కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు..

నగరంలోని హెచ్చెల్సీ కాలనీలోగల కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 21 రోజులుగా ఆలయంలో నిర్వహిస్తున్న సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన పారాయణాలు గురువారం నాటికి ముగిశాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలం కరణలు చేసి పూజలు జరిపారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ్‌కుమార్, టీసీ జయచంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



గూగూడు ఆలయానికి చైర్మన్‌ను నియమించాలి

నార్పల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూగూడు కుళ్లాయి స్వామి ఆలయానికి చైర్మన్‌ను నియమించాలని సీపీఐ మండలకార్యదర్శి సాకే గంగాధర్ పేర్కొన్నారు. నార్పలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శింగనమల ఎమ్మెల్యేగా బండారు శ్రావణి గెలుపొంది ఏడాదవుతున్నా గూగూడు ఆలయానికి చైర్మన్‌ను నియమించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి దేవదాయ అధికారులతో మాట్లాడి చైర్మన్ నియమించాలని కోరారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శులు చాపల రామాంజి, సుధాకర్, పాల్గొన్నారు.

నగరంలో గ్రీన్ ర్యాలీ

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ కాలుష్యనియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం నగరంలో గ్రీన్ ర్యాలీని నిర్వహించారు. తెలుగు తల్లి విగ్రహం వద్ద నుంచి టవర్‌క్లాక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బీవై మునిప్రసాద్ మాట్లాడుతూ భూమిపై మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో వసరమని అన్నారు. ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు, పౌరులు, ఇతర వ్యవస్థలు సమష్టిగా కాలుష్యనియంత్రణకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ ఆనంద్‌భాస్కర్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ఎగ్జిబిషన్ ప్రారంభం

అనంతపురం క్రైం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో నగరపాలిక ఆధ్వర్యంలో కమిషనర్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ఎగ్జిబిషన్, సేల్స్ స్టాల్‌ను ప్రారంభించారు. ఇందులో అరటి బెరడుతో చేసిన ప్లేట్లు, మట్టి గ్లాసులు, క్లాత్‌బ్యాగ్స్, జనపనార సంచులు, మ్యాట్స్, చెక్కతో చేసిన వంట సామగ్రి, ఆకులతో చేసిన విస్తర్లు తదితర వాటిని ఏర్పాటు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇవి భూమిలో కరిగిపోతాయని, ప్లాస్టిక్ చేసిన వాటిని ఉపయోగిస్తే ప్రజలతో పాటు జంతువులకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఎక్కడైనా ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ పావని, మెప్మా పీడీ విశ్వజ్యోతి కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన

అనంతపురంరూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటుకలపల్లి, కందుకూరు గ్రామాల్లో గురువారం ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త జాహ్నవి వేరుశనగ, కంది, శనగ, బత్తాయి పంటల్లో వచ్చే చీడ, పీడలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. అనంతరం స్థానికంగా ఉన్న రైతు సేవా కేంద్రాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పలువురు వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

రాప్తాడు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాప్తాడు సమీపంలో ఐషర్ షోరూం వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు చెందారు. రామినేపల్లికి చెందిన బి. లింగారెడ్డి (75) బి. లింగారెడ్డి, వెంకటరమణ ద్రాక్ష కటింగ్‌కు కూలీలుగా వెళ్లేవారు. ఈ క్రమంలో ద్రాక్ష కటింగ్‌కు ఇద్దరు తెల్లవారుజామున 5 గంటల సమయంలో ద్విచక్రవాహనంలో స్వగ్రామం నుంచి రాప్తాడుకు వెళుతుండగా ఐషర్ షోరూం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో లింగారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన వెంకటరమణను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లింగారెడ్డికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కార్పొరేట్ ఫీజుల దోపిడీ కట్టడి చేయాలని ధర్నా

అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జిల్లా కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ కట్టడి చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నగరంలోని డీఈఓ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు, ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి పరమేష్, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, ఏఐఎస్‌టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ మాట్లాడుతూ.. కార్పొరేట్ స్కూళ్లు ఇష్టారాజ్యంగా ఫీజుల రూపంలో రూ.లక్షలు గుంజుతున్నాయన్నారు. పలు స్కూళ్లు అనుమతులు లేకున్నా సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ పేరుతో నడుస్తున్నాయన్నారు. అధికారులు ప్రైవేట్ స్కూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్కూళ్ల దోపిడీ అరికట్టకపోతే...జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఆంజనేయులు, నరసింహ, వంశీ, చం దు, మంజు, శివగిరి, విజయ్, మనోజ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.











ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

● పలు ప్రాంతాల్లో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు


గూగూడులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


అనంతపురం నగరంలో మొక్క నాటుతున్న నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి



శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో పర్యావరణ దినోత్సవంలో పాల్గొన్న పల్లె కిశోర్


చెన్నేకొత్తపల్లిలో మొక్కలు నాటుతున్న టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి

నార్పల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాల్లో పలుచోట్ల గురువారం ఉదయం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నార్పల మండలం గూగూడు గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఆర్డీఓ కేశవనాయుడు మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర, హరితాంధ్రప్రదేశ్ సాధన కోసం సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని, ఈ యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు ఆలం వెంకటనరసానాయుడు, నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల బాబు, సాగునీటి సంఘాల అధ్యక్షుడు ఆలం నాగార్జున నాయుడు, ప్రతాప్ చౌదరి, ఎంపీడీఓ మమతా దేవి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసమూర్తి, సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్, ఎంఈఓ నారప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అనంతపురం క్రైం: నగరంలోని వివిధ ప్రాంతాల్లో నగర పాలిక కమిషనర్ బాలస్వామి 2002 మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా చొరవ చూపేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఉద్యోగి, నగర పౌరులు మొక్కలను నాటి పరిరక్షించాలని సూచించారు.

●అనంతపురంరూరల్: నగరంలోని జేఎన్‌టీయూ రోడ్డులో గల విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞచేశారు. అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. టెక్నికల్ ఈఈ ప్రసాద్, అనంతపురం డివిజన్ ఈఈ జేవీ రమేష్, ఏఓ రాజశేఖర్, కమర్షియల్ డీఈఈ రామకృష్ణ, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ఆలమూరు సమీపంలోగల శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో శ్రీబాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిశోర్ విద్యార్థులు, అధ్యాపకులతో కలసి కళాశాల ప్రాంగణంలో వెయ్యి మొక్కలు నాటారు. కళాశాల అసోసియేట్ డీన్ నారాయణ రెడ్డి, పర్యావరణ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రోడ్డు పక్కల, వాహనదారులకు మొక్కలు అందజేసి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ మొక్కలు ఇళ్ల పరిసరాల్లో నాటి సంరక్షించాలని సూచించారు. కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బండిరమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

●శింగనమల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎంపీడీఓ భాస్కర్, వైద్యాధికారి రోహినాథ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. రాష్ట్రనాయి బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, ఏపీఓ దామోదర్, పంచాయతీ కార్యదర్శిలు తదితదిరులు పాల్గొన్నారు.

●చెన్నేకొత్తపల్లి: మండలకేంద్రంలోని ఓ రైతు పొలంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి, అధికారులు, ఉపాధికూలీలు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మురళీధ ర్, ఎంపీడీఓ బాలకృష్ణుడు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఈఓఆర్‌డీ అశోక్‌నాయక్, ఏపీఓలు జయమ్మ, గోవిందనాయక్, టీడీపీ కన్వీనర్ ముత్యాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●గార్లదిన్నె: మండలకేంద్రంతో పాటు మర్తాడు గ్రామంలో అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, డిప్యూటీ ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏపీఓ ఓబన్న, నాయకులు గేటు క్రిష్టారెడ్డి, పాండు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● రాప్తాడు: మండలంలోని మరూరు సమీపంలో నేషనల్ హైవే టెక్నికల్ మేనేజర్ మురళీకృష్ణ 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు హేమ, పరేట్ పటేల్, నాగరాజు, నర్సిరెడ్డి, మనోహర్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అయ్యవారిపల్లిలో అధికారులు, టీడీపీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్, ఏపీఓ సావిత్రి, సర్పంచ్ శశికళ, కన్వీనర్ కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

●అనంతపురం క్లాక్‌టవర్: నగరంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఆవరణలో డీఆర్‌డీఏ పీడీ శైలజ మొక్కలు నాటారు. అనంతరం సిబ్బందితో ప్లాస్టిక్ నియంత్రణ, మొక్కల నాటడంపై ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ రాధారాణి, డీపీఎంలు, ఏపీఎంలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● అనంతపురం టౌన్: నగరంలోని మెడికల్‌కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు మాణిక్యాలరావు, జిల్లా ఆస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు వేరే వేరుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎంఓలు డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ హేమలత, డా క్టరు పద్మజ, సీనియర్‌డాక్టర్లు రామస్వామినాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● అనంతపురం అర్బన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వారు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. స్థానిక కోర్టు రోడ్డులోని ఆ సంస్థ కార్యాలయం వద్ద వ్యవస్థాపకులు మూర్తి మొక్కలు పంపిణీ చేశారు. సంస్థ సలహాదారుడు హృషికేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వైద్య, ఆరోగ్యశాఖ, నగర పాలక సంస్థ అధికారులు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం డీఎంహెచ్ఓ, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్, నగర పాలక సంస్థ కమిషనర్లతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్రత వాతావరణం ఉండకూడదన్నారు. డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శానిటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. కరోనాపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో కరోనా వార్డులు ఏర్పాటు చేసి, అందులో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజలు కరోనాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఘనంగా పర్యావరణ పరుష

చెన్నేకొత్తపల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంలోని టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో స్థానిక చింతవనం కార్యాలయ ఆవరణంలో పర్యావరణ పరషను గురువారం ఘనంగా నిర్వహించారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, రొద్దం మండలాల నుంచి పొదుపుమహిళలు, సేంద్రియ వ్యవసాయం చేసే రైతులు హాజరయ్యారు. ముఖ్యఅతిధులుగా టింబక్టుకలెక్టివ్ వ్యవస్థాపకులు బబ్లూ గంగూలి, మేరివటమట్టం హాజరై పర్యావరణ సంబంధించినస్టాల్స్‌ను ప్రారంభించారు. అనంతరం మేరి మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో ఉమ్మడి భూముల్లో పచ్చదనాన్ని పెంపొందించాల్సినబాధ్యత మనందరిపై ఉందన్నారు.


మాట్లాడుతున్న మేరి వటమట్టం

పరషలో కల్పవల్లి అటవీ ఉత్పత్తులు, చిగురు, సేంద్రియ ఎరువులు, కషాయాలు, రాయలసీమ వాటర్ ప్రాజెక్టు, చిరుదాన్యాలు స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కోలాటం,చెక్కభజన, పిల్లలు ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. సంస్థ ఈడీ సుకన్య , సీఈఓ చిరంజీవి, ప్రోగ్రాం మేనేజర్లు జనచైతన్యసమాఖ్యసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూ వార్డన్‌గా ప్రొఫెసర్ ముణి నారాయణప్ప

అనంతపురం సెంట్రల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూ గ్రామీణాభివృద్ధి, సామాజిక కృషి విభాగాధిపతి ప్రొఫెసర్ ముణినారాయణప్ప గురువారం నూతన వైస్ ప్రిన్సిపాల్, వార్డన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇందుకుగాను ఆయనను రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఇతర ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ముణినారాయణప్ప మాట్లాడుతూ హాస్టళ్లను మెరుగుపరిచేలా తనవంతు కృషి చేస్తానని అన్నారు.

విద్యార్థులకు ఇంటర్వ్యూలు

అనంతపురం సెంట్రల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధర్యంలో గురువారం ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలను నిర్వహించారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 40మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి తెలిపారు. ఇందులో ఎంపికైన వారికి ఏడాదిపాటు శిక్షణ ఉంటుందన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా ఇంటర్వ్యూలు జరిగాయని, విజయవాడలో మరో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికచేస్తారని వివరించారు.

గర్భందాల్చిన బాలిక..?

రామగిరి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక గర్భం దాల్చినట్టు విశ్వసనీయ సమాచారం. గ్రామంలో కొందరు యువకులు.. బాలికను ట్రాప్ చేసి లోబరుచుకున్నట్టు, తర్వాత గర్భం దాల్చడంతో వారు తమకు సంబంధం లేదంటూ ఎవరికివారు తప్పించుకున్నట్టు తెలిసింది. సమాచారం పోలీసుల వరకు వెళ్లడంతో వారు విచారిస్తున్నట్టు తెలిసింది. దీనిపై సీఐ శ్రీధర్‌ను అడగ్గా.. తమకు పూర్తి సమాచారం లేదని, ఫిర్యాదు వస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు గ్రామంలో విచారణకు వెళ్లినపుడు అక్కడ బాధితులు లేనట్టు సమాచారం.

రిమాండ్‌కు పోక్సో కేసు నిందితుడు

గార్లదిన్నె, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామంలో దస్తగిరి అనే యువకుడు ఓ బాలికను వేధింపులకు గురి చేస్తుండంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం పోలీసులు ఆ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పరారీలో ఉన్న ఆ యువకున్ని గురువారం శింగనమల సీఐ కౌలుట్లయ్య, గార్లదిన్నె ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌బాషా ఆధ్వర్యంలో సిబ్బంది మర్తాడు క్రాస్‌లోని ఓ పెట్రోల్ బంకు వద్ద అరెస్టు చేశారు. అనంతరం అతడిని రిమాండ్ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

దళితుల వెన్నుపోటుదారుడు జగన్

అనంతపురంరూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్‌జగన్ దళితులను వెన్నుపోటు పొడిచారని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీఆర్ దాస్ విమర్శించారు. ఆమేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎంతోమంది దళితులను హతమార్చారన్నారు. ఎంతోమంది అత్యాచారాలకు, దౌర్జన్యాలకు గురయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సైతం మింగేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు కూడా రద్దు చేసి దళితుల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. వైఎస్ జగన్ అవగాహనలేని పరిపాలన సాగించి దళితులకు పూర్తిగా అన్యాయం చేశారని ఆయన పేర్కొన్నారు.

కిమ్స్ సవీరా వంద బారికేడ్ల వితరణ

అనంతపురం క్రైం/టౌన్, జూన్5(ఆంధ్రజ్యోతి) : నగరంలోని కిమ్స్ సవీరా యాజమాన్యం సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా జిల్లా పోలీస్ శాఖకు 100 బారికేడ్లు వితరణ చేసింది. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వీటిని గురువారం ఎస్పీ జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వీటిని జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల కట్టడికి వినియోగిస్తామన్నారు. అనంతరం కిమ్స్ సవీరా సీఓఓ సిద్దారెడ్డిని అభినందిస్తూ సన్మానించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్‌రెడ్డి, సీఐలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌పై దాడులు...

నగరపాలిక అధికారులు గురువారం నగరంలో ప్లాస్టిక్‌పై దాడులు నిర్వహించారు. నగర కమిషనర్ బాలస్వామి ఆదేశాల మేరకు నగర పరిధిలోని టిఫిన్ సెంటర్లు, హోటళ్లలో సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేశారు. మొత్తం 117.5కిలోల ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. రూ.33500 జరిమానా విధించారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం: మంత్రి సవిత



ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ టౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): భావితరాల భవిష్యత్తుకోసం పర్యావరణాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొంటున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత ఆధ్వర్యంలో గురువారం పెనుకొండలో 1500మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారన్నారు. ఆమేరకు కోటి మొక్కలు నాటి వాటికి జియోట్యాగింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో పచ్చదనం 30.5శాతం ఉందని దానిని 50శాతానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎక్కడైనా చెట్లు నరికితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, నగర పంచాయతీ కమిషనర్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ నరేష్ కృష్ణ, ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరెడ్డి, నాయకులు శ్రీరాములు, ప్రసాద్, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, షౌకత్, మాధవనాయుడు, పోతిరెడ్డి, గుట్టూరు సూరీ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బడిలో బాల్య స్మృతులు

రాయలచెరువులో 1974-75 పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం


రాయలచెరువులో 1974-75 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

యాడికి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): అర్ధ శతాబ్దం గడిచినా, వారిలో కలిసి చదువుకున్న వారితో ఉన్న జ్ఞాపకాలు పోలేదు. వృద్ధులైన చిన్న నాటి అనుబంధం మరచిపోలేదు. అందుకే మళ్లీ ఒకసారి వారంతా తాము చదివిన పాఠశాలలో కలుసుకున్నారు. బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనానికి మండలంలోని రాయలచెరువు హైస్కూల్ వేదికైంది. ఈ పాఠశాలలో 1974-75 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి విద్యార్థులు 25 మంది హాజరయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందంగా గడిపారు. ఇది తమ జీవితంలో మర్చిపోలేనిరోజు అని తెలిపారు. కార్యక్రమంలో నాటి విద్యార్థులు విశ్వనాథ్, శివప్రసాద్, సత్య శ్రీనివాసులు, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోండి

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రామిరెడ్డి

అనంతపురం కల్చరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు 2025 సంవత్సరానికి సంబంధించి సీసీఎస్ ద్వారా అందించే ఆర్థికసాయం (వృద్ధాప్య సాయం) కోసం ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రామిరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. సీసీఎస్‌లో కనీసం ఐదేళ్ల సర్వీసు కలిగి, 63 సంవత్సరాలు నిండినవారు అర్హులన్నారు. ఆర్టీసీ భద్రతా పథకంలో సభ్యులుగా ఉన్నవారు అనర్హులు అని తెలిపారు. ఆసక్తి, అర్హతగలవారికోసం అనంతపురం డిపో వద్ద దరఖాస్తు ఫాంలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోపు విజయవాడ ప్రధాన కార్యాలయానికి పంపాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9985431084 నంబరులో సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

కవితల పోటీకి ఆహ్వానం

అనంతపురం కల్చరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలకు జిల్లాలోని కవుల నుంచి కవితలను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు టీవీ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మీనాక్షమ్మ ఫౌండేషన్ కార్యాలయంలో కవితల పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. టీవీ రెడ్డి మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనదలచిన కవులు 'ఆర్డీటీ సేవలు-అభాగ్యులకు వరాలు' అనే అంశంపై కవితలు పంపాల్సుంటుందన్నారు. ఈనెల 10వ తేదీ రాత్రి 10గంటలలోపు 73828 63523 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. పోటీలకు వచ్చిన కవితల్లో న్యాయనిర్ణేతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేస్తారన్నారు. విజేతలకు నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవికాంత్ రమణ, తోట నాగరాజు, ఆశ్రయ కృష్ణారెడ్డి, లింగాల పవన్ పాల్గొన్నారు.

బాలికల హాకీ జట్టు ఎంపిక


ఎంపికైన జిల్లా జూనియర్ బాలికల హాకీ జట్టు

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జిల్లా జూనియర్ హాకీ బాలికల జట్టును ఎంపికచేశారు. జట్టు వివరాలను గురువారం స్థానిక ఆర్డీటీ స్టేడియంలో హాకీ అనంతపురం కార్యదర్శి అనిల్‌కుమార్ ప్రకటించారు. జట్టులో వర్షిణి, స్వీటీ, మంజుష, భావన, మనోజ్ఞ, భానుతేజ, శాలిని, మిరాంబీ, మైథిలి, అక్షయ, శృతి, సాయిభవ్య, జ్యోతి, కావ్య, అర్చన, లక్ష్మి, మహేశ్వరి, లహరి చోటు దక్కించుకున్నారన్నారు. ఎంపికైన జట్టు ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు భీమవరంలో నిర్వహించే నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కోచ్ శంకర్, సహాయ కార్యదర్శి అక్రంబాషా పాల్గొన్నారు.

మరొకరికి కరోనా

జిల్లాలో రెండుకు చేరిన కేసులు



అనంతపురం టౌన్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో కొవిడ్ కేసు నమోదైంది. పెద్దవడుగూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన 49 ఏళ్ల వ్యక్తికి గురువారం పాజిటివ్ వచ్చింది. బాధితుడు కర్నూలులో చికిత్స పొందుతున్నాడు. అనంతపురం పాతూరుకు చెందిన ఓ మహిళకు బుధవారం పాజిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నారు. కొవిడ్ నిర్ధారణ అయిన వ్యక్తి శ్వాసకోశ సమస్యతో వారం క్రితం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. అక్కడ కొవిడ్ పరీక్షలు చేయగా, పాజిటివ్ అని తేలినట్లు డాక్టర్లు ప్రకటించారు. దీంతో జిల్లాలో కొవిడ్ బాధితుల సంఖ్య రెండుకు చేరింది. ఈ వేరియంట్ ప్రమాదకారి కాదని, అయితే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రమోషన్‌లు వద్దా..?

● సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు స్పందన కరువు ● 382 ఖాళీలకు 373 మంది టీచర్ల హాజరు

అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లకు సెకెండరీ గ్రేడ్ టీచర్లలో ఆసక్తి కనిపించడం లేదు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎస్జీటీల నుంచి స్పందన కరువైంది. ఖాళీల కంటే హాజరైన వారు తక్కువగా ఉండటం విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల పరిధిలో 382 స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులంను భర్తీ చేసేందుకు అర్హులైన ఎస్జీటీలకు గురువారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించారు. మూడు విభాగాల వారికి వేర్వేరు గదుల్లో వెరిఫికేషన్ నిర్వహించారు. కానీ ఆశించిన స్థాయిలో ఎస్జీటీలు రాలేదు. అధికారులు ఇచ్చిన గణాంకాల మేరకు ప్రభుత్వ యాజమాన్యంలో 26 పోస్టులకు 21 మంది, మున్సిపాలిటీల్లో 304 పోస్టులకు 300 మంది, మున్సిపల్ కార్పొరేషన్‌లో 52 పోస్టులకు 52 మంది వచ్చారు. 382 మందికి ప్రమోషన్లు ఇస్తామంటే 373 మంది మాత్రమే వెరిఫికేషన్‌కు రావడం గమనార్హం. ఒక్కో పోస్టుకు ఇద్దరు చొప్పున (1:2) పిలిస్తే.. కనీసం ఒక పోస్టుకు ఒక్కరు కూడా రాలేదు. గైర్హాజరైనవారికి శుక్రవారం కూడా వెరిఫికేషన్‌కు అవకాశం ఉంటుందని సమాచారం.

నేడు జడ్పీ మేనేజ్‌మెంట్ వారికి..

జడ్పీ యాజమాన్య పాఠశాలల ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పించేందుకు శుక్రవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తారు. జడ్పీ యాజమాన్యం కింద సుమారు 350 పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వనున్నారు. అర్హులైన ఎస్జీటీలను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఆహ్వానించారు.




సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పరిశీలిస్తున్న డీఈఓ ప్రసాద్ బాబు, హాజరైన టీచర్లు

ఇంకా రాలేదేం..?

బదిలీ ఉత్తర్వుల కోసం స్కూల్ అసిస్టెంట్ల నిరీక్షణ

అర్ధరాత్రి వరకూ జారీకాని ఉత్తర్వులు

కోరుకున్న చోటు దక్కుతుందో.. లేదోనని గుబులు

బదిలీలకు దరఖాస్తు చేసినవారు 4,589 మంది

అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): బదిలీ ఉత్తర్వుల కోసం స్కూల్ అసిస్టెంట్లు ఎదురుచూస్తున్నారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ ఇప్పుడొస్తుంది.. అప్పుడొస్తుంది అని ఉత్తర్వుల కోసం వేచి చూశారు. చాలామంది హైరానా పడుతూ కనిపించారు. కంపల్సరీ, రిక్వెస్ట్ కింద 4,589 మంది టీచర్లను బదిలీ చేశారు. వీరందరికీ ఉత్తర్వులు అందాల్సి ఉంది. బదిలీల కోసం స్కూల్ అసిస్టెంట్లు రాత్రిళ్లు కళ్లలో ఒత్తులు వేసుకుని మరీ పనిచేశారు. గంటల తరబడి కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల ముందు కూర్చొని ఆప్షన్లు పెట్టారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రంలోపు ఆర్డర్లు వస్తాని ఆశించారు. కానీ ఉత్తర్వుల గురించి జిల్లా అధికారుల వద్ద కూడా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఉపాధ్యాయులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కోరుకున్న పాఠశాల దక్కుతుందా..? ఏ పాఠశాలకు బదిలీ చేస్తారు..? ఎంత దూరంలో ఉంటుందో..! అని చర్చించుకున్నారు. రాత్రి 12 గంటల వరకూ ఉత్తర్వులు విడుదల కాకపోవడంతో అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు పలువురు ఫోన్ చేసి ఆరా తీశారు. సర్వర్ సమస్య కారణంగా ఉత్తర్వులు ఆలస్యమౌతాయని తెలిసింది.

బదిలీలకు దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు

సబ్జెక్టు	రిక్వెస్టు	కంపల్సరీ	మొత్తం
బయాలజీ	217	414	631
ఇంగ్లిష్	245	411	656
హిందీ	253	130	383
కన్నడ	3	0	3
గణితం	357	490	847
ఫిజికల్ ఎడ్యుకేషన్(పీడీ)	173	89	262
ఫిజికల్ సైన్స్	187	429	616
సంస్కృతం	3	4	7
సోషల్	279	265	544
స్పెషల్ ఎడ్యుకేషన్	37	0	37
తెలుగు	371	213	584
ఉర్దూ	8	11	19
మొత్తం	2,133	2,456	4,589

షైనింగ్ స్టార్స్ 222 మంది

టెన్త్‌లో 187, ఇంటర్‌లో 35 మంది ప్రతిభావంతులు

9న ఆర్ట్స్ కాలేజీలో సత్కారం.. రూ.20 వేల బహుమతి



అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్‌గా గుర్తించి, నగదు ప్రోత్సాహకంతో సన్మానించేందుకు విద్యాశాఖ సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా 222 మంది విద్యార్థులను రాష్ట్ర అధికారులు షైనింగ్ స్టార్స్‌గా (ప్రతిభా అవార్డులు-2025) ఎంపిక చేశారు. ఒక్కో విద్యార్థికి రూ.20 వేల ప్రోత్సాహక నగదు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రం అందిస్తారు. స్టార్స్‌గా ఎంపికైన టెన్త్, ఇంటర్ విద్యార్థులను ఈ నెల 9వ తేదీన ఆర్ట్స్ కాలేజీలో అధికారులు సత్కరిస్తారు.

పది విద్యార్థులు 187 మంది..

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 187 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్‌గా ఎంపిక చేశారు. అనంతపురం మండలంలో 10 మంది, రాప్తాడు, తాడిపత్రి మండలాల్లో 9 మంది చొప్పున, గార్లదిన్నెలో 8 మంది, బొమ్మనహాళ్, బుక్కరాయసముద్రం, కళ్యాణదుర్గం, పామిడి మండలాల్లో ఏడుగురు చొప్పున, గుత్తి, గుంతకల్లు, కంబదూరు, నార్పల, పుట్లూరు, రాయదుర్గం, శింగనమల, ఉరవకొండ, విడపనకల్లు, యాడికి మండలాల్లో ఆరుగురు చొప్పున, ఆత్మకూరు, బెళుగుప్ప, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట, కణేకల్లు, కుందుర్పి, పెద్దపప్పూరు, శెట్టూరు, వజ్రకరూరు, యల్లనూరు మండలాల్లో ఐదుగురు చొప్పున, కూడేరు మండలంలో నలుగురు, బ్రహ్మసముద్రం మండలంలో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు.

ఇంటర్‌లో 35 మంది..

ఇంటర్ పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించిన 35 మందిని స్టార్స్‌గా ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, కేజీబీవీ, ప్రైవేట్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ విద్యాసంస్థల్లో చదువుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల్లో టాప్ మార్కులు సాధించిన 35 మందిని సత్కరించనున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సత్కారానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

ఉత్తమ మార్కులు సాధించిన వారిని షైనింగ్ స్టార్స్‌గా ఎంపిక చేసి, సన్మానించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 9వ తేదీ అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీ డ్రామా హాల్‌లో వేడుకను ఘనంగా నిర్వహిస్తాం. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం మొదలౌతుంది. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు హాజరుకావాలి. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకకు ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించాలి.

-ప్రసాద్‌బాబు, డీఈఓ, అనంతపురం

బీటెక్ ఫలితాలు విడుదల


ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

అనంతపురం సెంట్రల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన బీటెక్ పరీక్షల ఫలితాలను గురువారం డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ నాగప్రసాద్‌నాయుడు విడుదల చేశారు. ఆయన మట్లాడుతూ.. ఏప్రిల్‌లో బీటెక్ ద్వితీయ సంవత్సరం రెండో సెమిస్టర్(ఆర్23) రెగ్యులర్‌తో పాటు (ఆర్15, 19, 20) సప్లిమెంటరీ, రెండో సంవత్సరం ప్రథమ సెమిస్టర్ (ఆర్15, 19, 20, 23) సప్లిమెంటరీ నిర్వహించామన్నారు. విద్యార్థులు ఫలితాలకోసం www.jntuarsults.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

13న అనంతలో మెగా జాబ్‌మేళా

అనంతపురం అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఈనెల 13న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో 13న ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటలదాకా జాబ్‌మేళా ఉంటుందన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో 50కిపైగా నేషనల్, మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, పీజీ చదివిన వారు తగిన సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్‌కు ముందుగా నమోదు చేసుకోవాలన్నారు. మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు దరఖాస్తు చేసుకొని, అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. వివరాలకు 9010039901, 8341366022, 9490682810ను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి డీఎస్సీ పరీక్షలు

గంటన్నర ముందే కేంద్రానికి చేరాలి

అనంతపురం విద్య, జూన్ 5(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో పరీక్షలు ఉంటాయి. ఈ నెల 30వ తేదీ వరకూ పరీక్షలు కొనసాగుతాయి. ఉమ్మడి జిల్లాలో 8, బెంగళూరులో 2 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అనంతపురం, సమీప మండలాల్లోని పీవీకేకే (8442), ఎస్ఆర్ఐటీ (సెంటర్ కోడ్ 1848), అనంతలక్ష్మి(1870), ఎస్వీఐటీ (2717), నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ స్కూల్ యాక్షన్ ఆఫ్ ఇండియా (37512), గుత్తి గేట్స్ కాలేజీ (2181), తాడిపత్రిలో సీవీ రామన్ (29025), పుట్టపర్తిలోని సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్(8936), బెంగళూరులోని బిట్‌బై టెక్ సొల్యూషన్స్(35699), టెక్ చాలెంజ్ డిజిటల్ సొల్యూషన్స్(40071) సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 10 కేంద్రాలకు 45,816 మంది అభ్యర్థులను కేటాయించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయి. గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకెళ్లరాదు.

అప్పుడేమయ్యారు..?

- 2021లోనే ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రద్దు
- ప్రజాప్రతినిధులుగా అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదు?
- ఆర్డీటీ సమస్యకు రాజకీయ ముద్ర వేసి భ్రష్టు పట్టిస్తున్నారు
- పాదయాత్ర ఢిల్లీలో చేస్తే మంచిది
- మాజీ ఎంపీ తలారి రంగయ్యపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని ఫైర్



అనంతపురం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికారంలో ఉన్నపుడే ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రద్దయిందనీ, ప్రజాప్రతినిధులుగా అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని మాజీ ఎంపీ తలారి రంగయ్యను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రశ్నించారు. ఆర్డీటీ సమస్యకు రాజకీయ ముద్ర వేసి భ్రష్టుపటిస్తున్నారని రంగయ్య వ్యవహార శైలిపై మండిపడ్డారు. పాదయాత్ర ఢిల్లీలో చేస్తే మంచిదని హితవు పలికారు. గురువారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఎమ్మెల్యే అమిలినేని మీడియాతో మాట్లాడారు. 2021లో ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రద్దు చేశారన్నారు. అప్పట్లో వైసీపీ అధికారంలో ఉందన్నారు. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలుగా తలారి రంగయ్య, ఉషశ్రీచరణ్, ఇతర నేతలు అప్పట్లో ఎఫ్‌సీఆర్ఏ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎఫ్‌సీఆర్ఏ రద్దు అయ్యిందన్న భావన కల్పించేలా రకరకాలుగా వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్డీటీని ప్రజాప్రతినిధులు, మేధావులు, అన్నివర్గాల ప్రజలు కలిసికట్టుగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై తమ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లి ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ చేసేలా చొరవ చూపాలని కోరామన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. అది ప్రాసెస్‌లో ఉందని ఇటీవల సీఎం చంద్రబాబు చెప్పారన్న విషయాన్ని గుర్తుచేశారు. ఆర్డీటీ సమస్యను పరిష్కరించేందుకు సీఎం, మంత్రులతో చర్చించి, అఖిలపక్షం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌పై కేంద్ర హోం శాఖ మంత్రికి తాను లేఖ రాశాననీ, ఆయన సమాధానం పంపారన్నారు. తాము ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామన్నారు. ఇంతవరకు తన నియోజకవర్గంలో ఏ ఒక్కరోజూ ఇతర పార్టీ నాయకుల కార్యక్రమాలను అడ్డుకోవడంగానీ, గొడవలు చేయడంగానీ చేయలేదన్నారు. జగన్‌రెడ్డి నిర్బంధ విధానాల కారణంగానే ఆ పార్టీ 11 సీట్లకే పరిమితమైందన్న విషయాన్ని పాదయాత్ర చేసేవారు గుర్తుపెట్టుకుంటే మంచిదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి నిర్వీర్యమైందన్నారు. ఇప్పట్లో కోలుకోవడం కష్టమని ఇతర రాష్ట్రాల నాయకులు భావించారన్నారు. నిర్వీర్యమైన వ్యవస్థలను విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు చక్కబెట్టడం చూసి ఆయనను అభినందిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రజలతోపాటు సొంత చెల్లి, తల్లి, కుటుంబ సభ్యులను మోసం చేశారన్నారు.

నేడు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

అనంతపురం అర్బన్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాప్తాడు మండలం మైనార్టీ కాలనీలోని వెలుగు కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసయాదవ్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై వివరిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ఆధార్ కార్డు, మొబైల్, పాన్ కార్డు, బ్యాంకు పాసుపుస్తకం తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జగన్ మోసాలకళ..!

(5వ పేజీ తరువాయి)

వ్యక్తంచేశారు. పొలంలో బోర్లు వేయిస్తే.. పంటలు పండించుకుని అప్పుల ఊబి నుంచి గట్టెక్కవచ్చని ఆశపడ్డారు. వైసీపీ పాలకుల పుణ్యమాని అవన్నీ అడియాసలయ్యాయి.

విద్యుత్ కనెక్షన్ ఖర్చు రైతులపైకి..

మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కలకళ పథకం కింద 152 మంది రైతులను ఎంపిక చేశారు. ఉచితంగా బోరు వేసి, వాటికి అవసరమైన మోటార్లు, స్టార్టర్లు, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు రైతులకు అవగాహన కల్పించారు. బోర్లు, మోటార్లు, స్టార్టర్ల కంటే విద్యుత్ కనెక్షన్ కోసం భారీగా నిధులు అవసరమయ్యాయి. ఆ ఆర్థిక భారాన్ని ప్రభుత్వం రైతులపైకి నెట్టింది. జలకళ పథకం కింద బోర్లు వేయించుకునే రైతులు సొంత ఖర్చులతో విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే.. మోటారు, స్టార్టర్లు ఇచ్చేలా నిబంధనలు తెచ్చింది. దీంతో జలకళపై రైతులు పెట్టుకున్న ఆశలు ఆవిరైపోయాయి. రైతులు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చవుతుంది. దీనిని భరించలేక సన్న, చిన్నకారు రైతులు అప్పట్లో జలకళపై ఆశలు వదులుకున్నారు. జళకళ పథకం ప్రవేశపెట్టాక మూడేళ్లలో నియోజకవర్గవ్యాప్తంగా 40 మంది రైతుల పొలాల్లో మాత్రమే బోర్లు వేశారు. ఐదు మండలాల్లో కేవలం 11 మంది రైతులు మాత్రమే సొంత ఖర్చులతో జలకళ పథకం కింద వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. వారికి మాత్రమే మోటార్లు, స్టార్టర్లు అందించారు.


ఎంపీడీఓ కార్యాలయంలో కనిపించని మోటార్లు, స్టార్టర్లు

మిగిలిన రైతులు బోర్లు వేయించుకున్నా, విద్యుత్ కనెక్షన్ తీసుకోకపోవడంతో వారికి మోటార్లు, స్టార్టర్లు పంపిణీ చేయలేదు.

మోటార్లు, స్టార్టర్లు మాయం

జలకళ పథకం కింద రైతులకు పంపిణీ చేసేందుకు 80 మోటార్లు, స్టార్టర్లు వచ్చాయి. వాటిని అప్పట్లో స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని భవనంలో ఉంచారు. విద్యుత్ కనెక్షన్ తీసుకున్న 11 మంది రైతులకు మాత్రమే వాటిని పంపిణీ చేశారు. మిగిలినవాటిని కార్యాలయంలో ఉంచగా.. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక అవి మాయమయ్యాయి. వైసీపీ నాయకులే వాటిని మాయం చేసినట్లు రైతులు అప్పట్లో బహిరంగంగా ఆరోపించారు.

విద్యుత్ కనెక్షన్ మెలికతో ఇబ్బందులు



వైసీపీ హయాంలో జలకళ పథకం కింద నా పొలంలో బోరు వేశారు. విద్యుత్ కనెక్షన్ సొంత ఖర్చులతో వేయించుకుంటే మోటారు, స్టార్టర్ ఇస్తామని మెలిక పెట్టారు. అలానే కాలయాపన చేశారు. జలకళ పథకంతో ఒరిగిందేమీ లేదు.

-శంకర్‌నాయక్, రైతు, చందకచర్ల

మోటారు, స్టార్టర్ ఇవ్వలేదు

-చెన్నప్ప, రైతు, చందకచర్ల



జలకళ పథకం కింద నా పొలంలో బోరు వేశారు. దానికి విద్యుత్ కనెక్షన్ సొంత డబ్బులతో తీసుకున్నా. మోటారు, స్టార్టర్ ఇవ్వాలని అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. రైతుకు ప్రయోజనం చేకూర్చని జలకళ పథకం ఎందుకు?

నాసిన్‌కి వచ్చిన కేంద్ర మంత్రి



స్వాగతం పలుకుతున్న కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న

గోరంట్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలసముద్రం వద్దగల నాసిన్ అకాడమీకి కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ గురువారం విచ్చేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఆమె ఢిల్లీ నుంచి బయల్దేరి బెంగళూరు విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుంచి బయల్దేరి రాత్రి 8.30గంటలకు నాసిన్ అకాడమీకి చేరుకున్నారు. ఆమెకు జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న స్వాగతం పలికారు. తర్వాత మంత్రి నాసిన్ అకాడమీలోనే రాత్రి బస చేశారు. శుక్రవారం కేంద్రమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖమంత్రి సవిత, ఎంపీ పార్థసారథి, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ప్రజల సహకారం కావాలి

చరిత్ర కారుడు మైనాస్వామి



మల్లెల ఆలయాల వద్ద మైనాస్వామి తదితరులు

గోరంట్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లెల గ్రామం వద్ద గుట్టపై ఉన్న ప్రాచీన ఆలయాల పునర్నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని చరిత్రకారుడు మైనాస్వామి తెలిపారు. గోరంట్ల, వానవోలు, గుట్టిపల్లి, మల్లెల గ్రామస్థులతో కలిసి గురువారం ఆయన గుట్టపై ఉన్న రెండు పురాతన ఆలయాలను సందర్శించారు. గుప్తనిధుల అన్వేషణ కోసం గర్భగుడి, మహామండపంలో ఆరునుంచి 8 అడుగుల గుంతలు తవ్వి ఉండటాన్ని చూసి ఆవేదన వ్యక్తంచేశారు. లోపల కొంత విధ్వంసం జరిగినా ఆలయాలు చక్కగా ఉన్నాయని, రెండో వెంకటపతి దేవరాయలు 1638నాటి శాసనం ద్వారా భూదానాలు, ఆలయ నిర్వాహణ విషయాలు ప్రస్తావించినట్లు చెప్పారు. పరిసర గ్రామాల ప్రజలు ముందుకు వస్తే నిధుల సమీకరణ కోసం తాను కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ భక్తవత్సలం, వెంకటశివారెడ్డి, సత్యనారాయణరెడ్డి, బాలక్రిష్ణ, మస్తాన్ తదితరులున్నారు.

తుంపర్తి కాలనీలో చోరీ

బంగారు, వెండినగలు, నగదు చోరీ

ధర్మవరంరూరల్, జూన్5(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంపర్తి కాలనీలో నివాసం ఉండే తన ఇంట్లో చోరీ జరిగినట్లు మలుగూరు చంద్రప్ప గురువారం పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశాడు. తాము ఈనెల 3న బంధువుల ఇంటికి బెంగళూరుకు వెళ్లామన్నారు. తిరిగి గురువారం ఇంటికి రాగా బీరువా తలుపులు తాళాలు తీసినట్లుగా ఉండటంతో గమనించామన్నారు. బీరువాను తెరిచి చూడగా అందులో ఉన్న నగదు, బంగారు, వెండినగలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించామన్నారు. బీరువాలో ఉన్న ఒక టిన్నర తులం బంగారు కమ్మలు, 8తులాల వెండిగొలుసులు, రూ.లక్ష నగదు చోరీ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృత్యువాత

గుత్తి, జూన్5(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం రోడ్డు ప్రమాదంలో గొల్ల కార్తీక్ (30) మరణించగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. యాడికి మండలం కొట్టాలపల్లికి చెందిన కార్తీక్.. తన ఊరికే చెందిన స్నేహితుడు శ్రీనివాసరెడ్డితో కలిసి గుత్తిలో ఓ వివాహానికి హాజరయ్యేందుకు ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. పట్టణ పరిధి తాడిపత్రి రోడ్డులో ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. బైక్ నుంచి కార్తీక్ కిందపడగానే వెనుక వైపు వస్తున్న లారీ అతడి తలపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీనివాసరెడ్డి గాయపడ్డాడు. మరో బైక్‌లో వస్తున్న యాడికికి చెందిన బషీర్, రమేష్ కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కార్తీక్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

బాస్కెట్‌బాల్ చాంపియన్

అనంతపురం జట్టు



పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన అనంతపురం జిల్లా జట్టు

చిత్తూరు క్రీడలు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): చిత్తూరులోని మెసానికల్ మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ అండర్-23 మహిళ, పురుషుల చాంపియన్‌షిప్ పోటీలు గురువారంతో ముగిశాయి. చిత్తూరు బాస్కెట్‌బాల్ అసోసియేషన్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 13 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో అనంతపురం, మహిళల విభాగంలో కృష్ణా జట్లు విజేతలుగా నిలిచాయి. పురుషుల రన్నరప్‌గా చిత్తూరు జట్టు, మూడో స్థానంలో ఈస్టుగోదావరి జట్టు నిలిచింది. మహిళల విభాగంలో రన్నరప్‌గా ఈస్ట్ గోదావరి, మూడో స్థానాన్ని వెస్ట్‌గోదావరి దక్కించుకుంది.

బడి ఉన్నతం

నియోజకవర్గానికి ఆరు ఉన్నత పాఠశాలలు మంజూరు

- కదిరి పట్టణంలోనే నాలుగు ఏర్పాటు
- తీరనున్న విద్యార్థులు, తల్లిదండ్రుల కష్టాలు

భయం లేకుండా పాఠశాలకు వెళతా



నిజాంవలి కాలనీలో ఉన్నత పాఠశాల ఏర్పాటు చేస్తే భయం లేకుండా పాఠశాలకు వెళ్లవచ్చు. ప్రస్తుతం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నా. పాఠశాలకు వెళ్లాలంటే ఆటో ఉండాల్సిందే. ఆటోలో వేళ్లే సమయంలో భయంగా ఉంటుంది. నేను ఇళ్లు చేరేంతవరకు అమ్మానాన్నలు నా గురించే ఆలోచిస్తుంటారు. ఇక్కడ పాఠశాల ఉంటే ఏ ఇబ్బంది ఉండదు.

-షేక్ నజియా, నిజాంవలికాలనీ



ఉన్నత పాఠశాలగా మారిన ఫస్ట్‌వార్డు బాలికల పాఠశాల

కదిరి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కదిరి నియోజకవర్గానికి ఆరు ఉన్నత పాఠశాలలు మంజూరు చేసింది. ఇందులో కదిరి పట్టణంలోనే నాలుగు పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. దీంతో ప్రాథమిక విద్యతో పిల్లల చదువు ఆగిపోకుండా ఉత్నత విద్య కొనసాగించడానికి ఈ ఉన్నత పాఠశాలలు ఎంతో ఉపయోగపడనున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గానికి పాఠశాలల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి ఎక్కువగా ఉంది.

తగ్గనున్న దూరాభారం

కదిరిలోని నిజాంవలి కాలనీ, మశానం పేట, రాణీపేట పాఠశాల, అడపాలవీధిలో ఫస్ట్ వార్డు బాలికల పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా మారనున్నాయి. నిజాంవలి కాలనీలో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఐదో తరగతి తర్వాత ప్రాథమికోన్నత విద్య కోసం దాదాపు 5 కిలో మీటర్ల దూరం ఉండే పాఠశాలలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం నిజాంవలి కాలనీలో ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల అందరు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంది. తరగతి గదులు కొరత లేకుండా ఇదే కాలనీలో ఉండే మైనారిటీ పాఠశాలను ఉపయోగించుకోవచ్చని స్థానికులు చెబుతున్నారు. ఈపాఠశాలలో దాదాపు 18 గదుల వరకు ఉన్నాయి. మశానంపేట పాఠశాలను ఉన్నత పాఠశాలగా చేశారు. ఇక్కడి విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంది. రాణీపేట పాఠశాల, అడపాల వీధిలో ఉండే ఫస్ట్ వార్డు బాలికల పాఠశాలను కూడా ఉన్నత పాఠశాలలుగా మార్చారు. వీటితో పాటు మండలంలో కాళసముద్రం పాఠశాల, గాండ్లపెంట మండలంలోని మలమీదపల్లి పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చారు. నియోజకర్గ వ్యాప్తంగా ఆరు ఉన్నత పాఠశాలు మంజూరు కావడంతో ఉపాధ్యాయులతో పాటు ప్రత్యేకంగా ఉన్నత పాఠశాల భవనాలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు.

తీరనున్న కష్టాలు

ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత విద్యకు పంపాలంటే తల్లిదండ్రు లకు ఎంతో ఇబ్బందిగా ఉండేది. విద్యార్థులకు ఎంతో ప్రయాణ భారం ఉండేది. ప్రస్తుతం ఆరు ఉన్నత పాఠశాలలు మంజూరు కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల కష్టాలు తీరనున్నాయి. ముఖ్యంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోకుండా ఈ ఉన్నత పాఠశాలలు ఉపయోగపడనున్నాయి. నిజాంవలి కాలనీ నుంచి ఎంతో విద్యార్థినులు 5 కిలో మీటర్ల దూరంలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌కు, బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి వచ్చేది. వచ్చి పోవడానికి ఏడాదికి వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వచ్చేది. దీంతో ఎంతో మంది మైనారిటీ విద్యార్థినుల చదువు మధ్యలోనే ఆగిపోయేది. ప్రస్తుతం నిజాంవలి కాలనీ, మశానంపేటలో ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు చదువు నిరాటకంగా కొనసాగనున్నది. కాళసముద్రం గ్రామంలో ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల చిప్పలమడగు, యర్రదొడ్డి, మీటేనాయక్, రామదాసునాయక్, నాగురుపల్లి, కొత్తపల్లి, రొద్దంవారిపల్లి, బోడే నాయక్‌తండ, ఎరుకలవాండ్లపల్లి, యర్రదొడ్డి క్వాటర్స్, నడింపల్లి తదితర గ్రామంలోని విద్యార్థులందరు ప్రయోజనం కలగనుంది. మలమీదపల్లి గ్రామం మండల కేంద్రానికి దాదాపు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడి నుంచి ఉన్నత విద్య కోసం గాండ్లపెంటకు విద్యార్థులు రావాల్సి ఉంది. ప్రస్తుతం మలమీదపల్లిలోనే ఉన్నతపాఠశాల ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

రవాణా ఖర్చులు ఉండవు



నిజాంవలి కాలనీ నుంచి బాలికల ఉన్నత పాఠశాల వెళ్లాలంటే నెలకు వెయ్యి రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఇక్కడే పాఠశాల ఏర్పాటు చేస్తే రవాణ ఖర్చులు ఉండవు. రోజు ఆటోలో వెళ్లాల్సిన పని, భారం తగ్గుతుంది. పుస్తకాల మోత ఉండదు. సమయం ఆదా అవుతుంది. ఇంటికి త్వరగా వెళ్లడానికి ఇబ్బంది ఉండదు.

-పూజిత, నిజాంవలికాలనీ

ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే..



ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే ఉన్నత పాఠశాలల ఏర్పాటు జరుగుతోంది. కదిరి పట్టణంలో నాలుగు, మండలంలోని కాళసముద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం. వీటి ఏర్పాటులో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి, ప్రోత్సాహం ఎంతో ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కూడా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

-చెన్నకృష్ణ, ఎంఈఓ, కదిరి

ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వ ప్రాధాన్యతలు



నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిచడమే మా ప్రభుత్వ ప్రాధ్యానతలు. విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నాం. ఉన్నత పాఠశాలల ఏర్పాటు గురించి ఉపాధ్యాయులు, ఎంఈఓ నా దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అందుకు అవసరమైన అనుమతుల మంజూరు కోసం ఉన్నతాధికారులతో మాట్లాడా. ఉన్నత పాఠశాలల ఏర్పాటు తరువాత అన్ని సౌకర్యాలు కల్పించడానికి పూర్తిగా సహకారం అందిస్తా.

-కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్యే, కదిరి

అరకొరేనా..!

జిల్లాకు తక్కువగా విత్తన వేరుశనగ కేటాయింపు

- మూడు బస్తాలు సరిపోవంటున్న అన్నదాతలు
- బహిరంగ మార్కెట్‌లో అధిక ధరతో ఆందోళన
- పంపిణీ కోసం నిరీక్షిస్తున్న రైతులు



కదిరిలో విత్తన వేరుశగన ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పుట్టపర్తి/మడకశిర, జూన్5(ఆంధ్రజ్యోతి): జిల్లాకు అరకొరగా విత్తన వేరుశనగ కేటాయించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు సడలించి, సాగుకు అవసరమైన మేరకు విత్తన వేరుశనగ పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాభావంతో సంభవించిన నష్టాల వల్ల జిల్లాలో ప్రతి ఏటా ఖరీఫ్‌లో వేరుశనగ సాగు తగ్గుతోంది. నియోజకవర్గంలో ఐదేళ్ల కిందట 48వేల హెక్టార్లలో వేరుశనగ సాగయ్యేది. అది గత ఏడాదికి 28వేల హెక్టార్లకు పడిపోయింది. ఈ ఏడాది ముందస్తు వర్షాలు మురిపిస్తుండటంతో రైతులు ఆశగా విత్తన సాగుకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వం కూడా 40 శాతం సబ్సిడీపై విత్తన వేరుశనగ రైతులకు అందిస్తోంది. అయితే అరకొరగా కాకుండా అవసరమైన మేరకు విత్తన వేరుశనగ పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

42వేల హెక్టార్లకు మాత్రమే..

ఖరీఫ్‌లో సాగుకు ప్రభుత్వం జిల్లాకు 63వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగను కేటాయించింది. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 1.5 లక్షల హెక్టార్లు. అయితే ప్రభుత్వం కేటాయించిన విత్తనం 42వేల హెక్టార్లకు మాత్రమే సరిపోతుంది. దీంతో రైతులు అవసరమైన విత్తనాన్ని బయటి మార్కెట్‌లో కొనాల్సిందే. గత రబీ సీజన్‌లో బోరుబావుల కింద పంట పండి ఉంటే 30 శాతం రైతులకు విత్తన సమస్య ఉండేది కాదు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ధరతో పోలిస్తే బయటి మార్కెట్‌లో విత్తన వేరుశనగ ధర అధికంగా ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ విత్తనం పంపిణీ ఆలస్యం కావడంతో కొంత మంది రైతులు కర్ణాటక ప్రాంతానికి వెళ్లి వేరుశనగ కాయలను క్వింటా రూ.7000లతో కొనుగోలు చేశారు. మరికొంత మంది రైతులు కాయలు కాకుండా నేరుగా విత్తనాలనే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీ పై ఇస్తున్న మూడు బస్తాలు ఎకరాలో సాగు చేసేందుకే సరిపోతున్నాయి. దీంతో రెండు నుంచి ఐదు ఎకరాలు సాగు చేసే రైతులు బహిరంగా మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. కర్ణాటకలో విత్తన కాయలకు డిమాండు పెరగడంలో అక్కడ కూడా వ్యాపారులు రేట్లు పెంచినట్లు సమాచారం.


పంపిణీ ఎప్పుడో..?

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వారం రోజులు అవుతున్నా విత్తన వేరుశనగ పంపిణీ తేదీ ఖరారు కాలేదు. వ్యవసాయ శాఖ మాత్రం విత్తనం పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతోంది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. గత నెలలోనే విత్తన వేరుశనగ ప్రాసెసింగ్ పూర్తి చేశారు. అయితే అవి జిల్లాలో ఇంకా చాలా రైతు సేవా కేంద్రాలకు పూర్తి స్థాయిలో చేరలేదు. దీంతో పంపిణీ తేదీని ఖరారు చేయలేక వ్యవసాయ శాఖ ఎదురుచేసే పరిస్థితి నెలకొంది.

జిల్లాకు చేరింది 18వేల క్వింటాళ్లే..

జిల్లాలో 63918 క్వింటాళ్ల వేరుశనగ విత్తన పంపిణీకి అనుమతికి ఇవ్వగా ఏపీ సీడ్స్ సరఫరా చేస్తోంది. జిల్లాకు ఇంత వరకు 18 వేల క్వింటాళ్లు సరఫరా చేసినట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. గత నెలలోనే విత్తన సరఫరా మొదలు పెట్టినా జిల్లా లోని 416 రైతు సేవా కేంద్రాల్లో చాలా కేంద్రాలకు విత్తనం సరఫరా కాలేదు. జిల్లాలో ధర్మవరం, కదిరిలో ఏడు ప్రాసెసింగ్ యూనిట్లకు అనుమతులు ఇవ్వగా ఐదు యూనిట్లలో ప్రాసెసింగ్ జరుగుతోంది. జిల్లాకు అనుమతి ఇచ్చిన విత్తన సరఫరాలో ఆశించినంతమేర సరఫరా లేదన్న విమర్శలున్నాయి. అయితే ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు మాత్రం అదిగో ఇదిగో సరఫరా అంటూ ఊరిస్తూ వస్తున్నారు.

త్వరగా పంపిణీ చేయాలి



గత ఏడాది వేరుశనగ పంట దెబ్బతిని నష్టపోయాం. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయి. పొలాలను విత్తుకు సాగు చేసుకొని సబ్సిడీ విత్తన కోసం ఎదురు చూస్తున్నాం. నాకు ఐదెకరాల పొలం ఉంది. ప్రభుత్వం సబ్సిడీతో అందించే విత్తన వేరుశనగ ఎకరాకు మాత్రమే సరిపోతుంది. ప్రభుత్వం ఐదు ఎకరాలకు సరిపడు విత్తన వేరుశనగ అందించాలి. బయట మార్కెట్‌లో అధిక ధరకు వేరుశనగ కొనలేక ఇబ్బంది పడుతున్నాం.

- హనుమంతరాయప్ప, రైతు, మల్లినమడగు

63,918 క్వింటాళ్ల కేటాయింపు

శ్రీసత్యసాయి జిల్లాకు 63,918 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించింది. క్వింటా రూ.9,300 కాగా, సబ్సిడీ 40 శాతం పోను రైతు రూ.5,580 చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాకు కేటాయించిన విత్తన వేరుశనగ 63 వేల ఎకరాలకు సరిపోతుంది. మరో 28 వేళ క్వింటాళ్ల వేరుశనగ అవసరమని, ప్రతిపాదనలు పంపాం. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పంపిణీ తేదీని ప్రకటించి రైతులకు విత్తన వేరుశనగ అందజేస్తాం.

- వైవీ సుబ్బారావు, వ్యవసాయశాఖ జేడీ

వేర్వేరు ప్రాంతాల్లో నలుగురి ఆత్మహత్య

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నలుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. పెళ్లి కాలేదని పెనుకొండ మండలం గోనిపేటలో ఒకరు, ఉరవకొండ మండలం పెన్నహోబిలంలో మరో యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే తన అక్క భర్త మృతిని జీర్ణించుకోలేక పరిగి మండలం శ్రీరంగరాజులపల్లిలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. లేపాక్షి మండలం నాగానపల్లి గ్రామానికి చెందిన మహిళ కుటుంబ కలహాలు, సంతానం కలగలేదని ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

పెళ్లి కాలేదని యువకుడు..

పెనుకొండ రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనిపేట గ్రామంలో పెళ్లికాలేదనే మనస్తాపంతో శివకుమార్(31) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. గోనిపేట గ్రామానికి చెందిన సూర్యనారాయణ కుమారుడు శివకుమార్ కు వివాహ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. వయసు మీదపడుతున్నా పెళ్లి కాకపోవడంతో చాలా బాధపడేవాడు. ఈక్రమంలోనే తనకు ఇక వివాహం కాదేమోననే ఆందోళనతో గ్రామ సమీపంలోని వేపచెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల రైతులు గమనించి ఉరికి వేలాడుతున్న శివకుమార్‌ను కిందకు దించి ఆసుపత్రికి తరలించా రు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పెన్నహోబిలంలో మరో యువకుడు...



మంజునాథ్ (ఫైల్)

ఉరవకొండ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నహోబిలంలో పెళ్లి కాలేదన్న మనస్తాపంతో మంజునాథ్(30) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆమిద్యాలకు వెళ్లే దారిలో కాలిపోయిన మృతదేహం ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. సీఐ మహనంది తెలిపిన మేరకు ఆత్మకూరు మండలం సిద్ధలాంపురం గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి, సువర్ణమ్మ దంపతుల కుమారుడు మంజునాథ్. ఆర్ఎంపీగా పని చేశాడు. కొంత కాలంగా పెళ్లి సంబంధాలు చూసినా, ఏవీ సరిపోలేదు. ఈక్రమంలో తీవ్రంగా మనస్తాపం చెందాడు. ఈక్రమంలో మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదని కుటుంబసభ్యులు తెలిపారు. కుమారుడు కనిపించడం లేదని తల్లి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ మహనంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మంగళవారం రాత్రి ఫోన్లో చివరిగా మాట్లాడిన కాల్ డేటా ఆధారంగా మృతదేహం ఉన్న ప్రదేశానికి వెళ్లారు. అక్కడ స్కూటర్ తాళాలు, ద్విచక్ర వాహనం ఉండటాన్ని గుర్తించారు. పెళ్లి కాకపోవడం, ఆర్ఎంపీగా సక్సెస్ కాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బావ మృతిని తట్టుకోలేక...



శ్రీనివాసులు (ఫైల్)

పరిగి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని శ్రీరంగరాజులపల్లి ఎస్సీ కాలనీలో శ్రీనివాసులు(19) గురువారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన మేరకు మృతుడు శ్రీనివాసులు అక్క భర్త(మేనమామ) కిష్టప్ప ఈ ఏడాది మార్చిలో మృతి చెందాడు. దీంతో తీవ్రంగా మనస్తాపం చెందిన శ్రీనివాసులు తరచూ కిష్టప్ప సమాధి వద్దకు వెళ్లి రోదించేవాడు. బాధను మరచి పోవడానికి మద్యం తాగడాన్ని అలవాటు చేసుకుని, బానిసయ్యాడు. తల్లిదండ్రులు, అన్న కర్ణాటక రాష్ట్రంలో ఉంటుండగా శ్రీరంగరాజులపల్లిలో అవ్వ, తాత, అక్కతో కలిసి శ్రీనివాసులు ఉండేవాడు. అయితే గురువారం వారు మడకశిర మండలం సిద్దగిరి గ్రామానికి సమీప బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని హిందూపురం ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న అభి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంతానం కలగలేదని మహిళ..

లేపాక్షి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలు, సంతానం లేదన్న మనస్తాపంతో నాగానపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ భార్య సవిత(35) బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ షర్ఫుద్దీన్ తెలిపారు. సవితకు ఆదినారాయణతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. సంతానం లేకపోవడంతో తరచూ భార్య భర్తలు గొడవపడేవారు. భర్త తాగుడుకు బానిసై భార్యను వేధించేవాడని స్థానికులు తెలిపారు. బుధవారం రాత్రి భార్య భర్తలు గొడవపడగా అర్ధరాత్రి సమయంలో ఇంటి పైకప్పునకు చీరతో ఉరి వేసుకుంది. గమనించిన భర్త వెంటనే కిందకు దించి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బాలుడి అదృశ్యం.. కేసు నమోదు

గుంతకల్లుటౌన్,జూన్5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోర్టర్‌లైన్‌లో నివాసముంటున్న పరశురాముడు, జ్యోతి దంపతుల కుమారుడు 13 ఏళ్ల భరత్ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ మనోహర్ గురువారం తెలిపాడు. బుధవారం రాత్రి ఇంటి నుంచి భరత్ వెళ్లిపోయాడన్నారు. అతడి ఆచూకి కోసం తల్లిదండ్రులు పలు చోట్ల గాలించారు. బంధువుల ఇంట్లో కూడా ఆరా తీశారు. తన కుమారుడు కనిపించడంలేదని అతడి తండ్రి పరశురాముడు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బాలిక అదృశ్యం

కూడేరు మండల పరిధిలోని ఓ గ్రామంలో బాలిక అదృశ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు బుధవారం రాత్రి నుంచి బాలిక కనిపించలేదని తల్లి ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

నీటి తొట్టెలో పడి బాలుడి మృతి



చరణ్‌దీప్ మృతదేహం

పెద్దవడుగూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్రచేడు గ్రామంలో గురువారం ఇంటి సమీపంలో ఉన్న నీటితొట్టెలో పడి చరణ్‌దీప్ (3) మృతి చెందాడు. బాలుడిని బయట వదిలి తల్లి అరుణ ఇంట్లోకి వెళ్లింది. బాలుడు ఆడుకుంటూ వెళ్లి సమీపంలో ఉన్న నీటి తొట్టెలో పడి ఊపిరి ఆడక మృతిచెందాడు. కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన తల్లి అరుణ కుమారుడికి కోసం వెదికింది. చివరకు నీటితొట్టెలో అచేతనంగా పడి ఉన్న కుమారుడిని గుర్తించి, బయటకు తీసింది. అప్పటికే బాలుడు మృతి చెంది ఉండటంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.

పెన్నహోబిలంలో సౌకర్యాల లేమి..!

సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించని అధికారులు

ఉరవకొండ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నహో బిలం లో పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రమిది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక నుంచి భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. శని, ఆదివారాల్లో వందల సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. ఆలయ, పరిసర ప్రాంతాలన్నీ కనువిందుచేస్తున్నాయి. ఆ ప్రాంతంలో పర్యాటకులు కుటుంబసభ్యులతో వచ్చి సేదతీరి, ఆనందంగా గడుపుతూ ఉంటారు. జలపాతం వద్ద గతంలో పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలన్నీ ధ్వంసమయ్యాయి. దీంతో కనీసం కూర్చోవడానికి వీలులేకుండా పోయింది. పెన్నహోబిలంలో తిష్ట వేసిన సమస్యలు పరిష్కరించడంపై.. అభివృద్ధిపైన ఆలయ అధికారులు దృష్టిసారించడం లేదని విమర్శలున్నాయి. హెచ్చెల్సీకి నీరు వచ్చినపుడు జలపాతం చూడడానికి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. జలపాతం నీరు కిందకు పడే చోట రక్షణ గోడ ధ్వంసమై రెండేళ్లయింది.


జలపాతం సమీపంలో ధ్వంసమైన బెంచీలు

ఈ విషయంపై ఈఓ రమేష్‌ను వివరణ కోరగా... పెన్నహోబిలం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని, భక్తులకు, పర్యాటకులకు తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

న్యూస్ బాక్స్

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోండి

గుంతకల్లు టౌన్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ముస్లింలు బక్రీద్ పండుగను శనివారం ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం, హిందూ మతపెద్దలతో గురువారం నిర్వహించిన శాంతియుత సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవుల పేరుతో ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గోవధ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు మనోహర్, ఏపీ మస్తాన్, ప్రవీణ్‌కుమార్, కసాపురం ఎస్ఐ టీపీ వెంకటస్వామి పాల్గొన్నారు.

● గుత్తి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలతో సీఐ వెంకటేశ్వర్లు సమావేశంలో నిర్వహించారు. బక్రీదు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

● యాడికి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఈరన్న నిర్వహించిన శాంతి సమావేశంలో పలువురు హిందూ, ముస్లీం, క్రిస్టియన్‌లు పాల్గొన్నారు.

ప్రైవేట్ వాహనాల అడ్డగింత


ఆందోళన నిర్వహిస్తున్న షిర్డీసాయి ఫోర్ వీల్ మోటార్ వెహికల్ సంఘం నాయకులు

ఉరవకొండ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఉరవకొండ నుంచి అనంతపురానికి ప్రైవేట్ ఆపరేటర్లు అనుమతులు లేకుండా వాహనాలను నడుపుతున్నారని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని స్థానిక షిర్డీ సాయి ఫోర్ వీల్ మోటార్ వెహికల్ అసోసియేషన్ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టి.. ప్రైవేట్ వాహనాలను అడ్డగించి.. ఆ ఆపరేటర్లతో వాగ్వివాదానికి దిగారు. ఉరవకొండ బస్టాండ్ వద్ద నుంచే ప్యాసింజర్లను ఎక్కించుకుని తిప్పుతున్నా వీరిపై డిపో మేనేజర్ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఉరవకొండ డ్రైవర్స్, ఓనర్స్ వాహనాలకు మూడు నెలలకు రూ.9వేల దాకా పన్నులు కడుతున్నామని, ప్రైవేట్ వాహన ఆపరేటర్ల వల్ల తాము ఆదాయాన్ని కోల్పోతున్నామని వాపోయారు. దీనిపై ఆర్టీసీ డీఎం హంపన్నను వివరణ కోరగా.. ఈ విషయాన్ని ఆర్టీఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

రైల్వే టీటీఈ క్యాంటీన్ ప్రారంభం

గుంతకల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్స్ (టీటీఈ) రెస్ట్ రూంలో క్యాంటీన్‌ను డీసీఎం శ్రీకాంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీటీఈలు శ్రీధర్, సుభాన్, నిర్వాహకుడు రాయల్ వెంకటేశులు పాల్గొన్నారు.

గోవధను అడ్డుకోండి

కణేకల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గోవులను వధించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్, బీజేపీ నాయకులు ఎస్ఐ నాగమధుకు వినతిపత్రం అందించారు. గోవధ నిషేధ చట్టంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇందులో వీహెచ్‌పీ నాయకులు రవిచంద్ర, తిప్పేస్వామి, నాగరాజు, బీజేపీ అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, మనోజ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల మూసివేత

పుట్లూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏ. కొండాపురం గ్రామంలోని సూర్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలను మూసివేసినట్లు మండల విద్యాధికారి శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి పిల్లలను తల్లిదండ్రులు ఆ పాఠశాలలో చేర్పించవద్దని సూచించారు.

భోజన ఏజెన్సీలకు శిక్షణ

కూడేరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు నాణ్యమైన వంటకాల తయారీపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మార్సీ సెంటర్‌లో గురువారం నిర్వహించారు. ఎంఈఓలు మహమ్మద్‌గౌస్, సాయికృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెను ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు.

పొలికి దారిలో పొంచి ఉన్న ప్రమాదాలు


కోతకు గురైన కల్వర్టు, రోడ్డుపైకి వంగిన వేప చెట్టు

విడపనకల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొలికి గ్రామానికి వెళ్లే దారిలో రెండు చోట్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. చాబాల నుంచి పొలికి గ్రామానికి వెళ్లే దారిలో మూడవ కిలోమీటర్ వద్ద కల్వర్టు గతంలో వర్షాలకు కోతకు గురైంది. రాత్రి వేళ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించేందుకు ఈ కల్వర్టు వద్ద ఏ మాత్రం రోడ్డు నుంచి పక్కకు వచ్చినా.. ప్రమాదానికి గురి కావల్సిందే. దీనికి తోడుగా పొలికి గ్రామానికి దగ్గర్లోనే ఓ పెద్ద వేప చెట్టు ఈదురు గాలులకు రోడ్డుపైకి వంగి ఉంది. ఇది ఎప్పుడు రోడ్డుపై పడుతుందో అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి.. ప్రమాదాలు జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని పొలికి గ్రామస్థులు కోరుతున్నారు.

అసంపూర్తిగా నాడు - నేడు పనులు

వారంలో పాఠశాలలు పునఃప్రారంభం


దర్గా హొన్నూరులో అర్ధంతరంగా ఆగిపోయిన హైస్కూల్ తరగతి గదుల నిర్మాణం

బొమ్మనహాళ్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం మండలంలోని పలు పాఠశాలల్లో రెండో విడతలో నాడు - నేడు పథకం కింద చేపట్టిన పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. మండలంలో రెండో విడతలో 39 పాఠశాలల్లో రూ. 7.58 కోట్లతో వైసీపీ ప్రభుత్వం పనులకు శ్రీకారం చుట్టింది. అనేక పాఠశాలల్లో ఉన్న తరగతి గదులను , మరుగుదొడ్లను కూల్చివేసింది. నిర్మాణ పనులను ప్రారంభించింది. అయితే పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి వసతి, ఫర్నీచర్, మరమ్మతులు, తరగతి గదులు, ప్రహరీలు, గ్రీన్‌చాక్ బోర్డులు తదితర పనులు ఆగిపోయాయి. ఇలా పనులు ఆగిపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. ఈ పనుల పూర్తి చేసేలా ప్రస్తుత ప్రభుత్వమూ చర్యలు తీసుకోకపోవడం... మరో వారం పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండటంతో వారు అయోమయంలో పడ్డారు. కనీసం పాఠశాలలు ప్రారంభించేనాటికి మంచినీటి, మరుగుదొడ్ల సౌకర్యాలైనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిధులు విడుదల కాలేదు

రెండో విడత నాడు నేడు పథాకంలో 39 పాఠశాలలుకు రూ. 7.58 కోట్లు మంజూరు అయ్యాయి. రూ. 6.26 కోట్లు ఖర్చుతో పనులు జరిగాయి. నిధులు విడుదల కాకపోవడంతో పనులన్ని అగిపోయాయి. పాఠశాలలు పున ప్రారంభానికి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తరగతులు జరుగుతాయి. తాగునీటి సౌకర్యం కల్పిస్తాం

- మల్లికార్జున ఎంఈఓ 2, బొమ్మనహాళ్

మురడిలో కల్యాణ మండపం ప్రారంభం


కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

డీ.హీరేహాళ్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీమురడిలో గ్రామ పెద్దలు దాతల సహకారంతో కళ్యాణ మండపాన్ని నిర్మించారు. దీన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కళ్యాణ మండపంలో ఉచిత వివాహాలు నిర్వ హించారు. వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో మార్కెట్‌యార్డు చైర్మెన్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ గంగాధర, వెంకటరెడ్డి, పరంధామ, చెన్నవీర, గోపాల్ పాల్గొన్నారు.

● ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మురడి శ్రీఆం జనేయ స్వామి ఆలయం సమీపంలోని ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఇందులో ఎమ్మెల్యే కాలవ పాల్గొన్నారు. ఇందులో డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, రూరల్ సీఐ వెంకటరమణ, తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ దాస్‌నాయక్, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

● నేడు వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ : బొమ్మనహాళ్ మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమెల్యే కాలవ హాజరు అవుతున్నట్లు తెలిపారు.

● రాయదుర్గం : పట్టణంలో వాటర్ ప్లాంట్ వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో ఈ ఏడాది కనీసం లక్ష మొక్కలు నాటిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బొమ్మనహాళ్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేమకల్లు క్రాస్ సమీపంలో ఓ ద్విచక్ర వాహనాన్ని గురువారం ఓ ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన దేవరాజు, దేవమ్మ, వీరి కుమారుడు నాగేంద్ర బైక్‌లో బళ్లారి వైపు వెళ్తుండగా.. బళ్లారి వైపు నుంచి కళ్యాణదుర్గం వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో దేవమ్మకు చెయ్యి విరుగ్గా, నాగేంద్రకు కాలు విరిగింది. వీరిని స్థానికులు వెంటనే బళ్లారి విమ్స్‌కు తరలించారు. బస్సు డ్రైవర్ పరారయ్యాడు. బళ్లారి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పేలిన గ్యాస్ సిలిండర్

గుత్తిరూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాచుపల్లి గ్రామం జంగాల కాలనీలో పుల్లయ్యకు చెందిన బిందెల షెడ్ ఉంది. అందులో బైక్, ప్లాసిక్ వస్తువులు, సామగ్రి, బిందెలు ఉన్నాయి. గురువారం అందులోని చిన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో ఆ షెడ్ పూర్తిగా దగ్ధమైంది. దీంతో తనకు రూ. 4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

దాడికేసులో నలుగురి అరెస్ట్

తాడిపత్రి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో గత నెల వైసీపీ, టీడీపీ వర్గీయులు దాడిచేసుకున్న సంఘటనలో ఇరువర్గాలకు చెందిన నలుగురిని గురువారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. వాటర్‌ప్లాంట్ విషయంలో ఈ ఘర్షణ జరిగిందని, గణేష్, బాలయ్య, వేణుగోపాల్, రంగయ్య గాయపడ్డారని, ఈ కేసులో సజ్జలదిన్నె రాజు, ఓబులేసు, రాజగోపాల్‌రెడ్డి, రామచంద్రను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

హెచ్చెల్సీ డీఈగా దివాకర్‌రెడ్డి


దివాకర్‌రెడ్డి

కణేకల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ డీఈగా దివాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డీఈ మద్దిలేటి మే 31కు రిటైర్డ్ అయ్యారు. ఆయన స్థానంలో కడపలోని పులివెందుల బ్రాంచ్ కెనాల్‌లో డీఈ దివాకర్‌రెడ్డిని నియమించారు. నూతన డీఈని స్థానిక టీడీపీ మండల కన్వీనర్ లాలెప్ప, ఆనంద్‌రాజ్, ఆది, చెరువు సంఘం అధ్యక్షుడు రమేష్, చంద్రశేఖర్‌గుప్తా, మాబుసాబ్, చాంద్‌బాషా సన్మానించారు. అలాగే మండల నూతన ఎంపీడీఓ విజయసింహారెడ్డికి మండల టీడీపీ నాయకులు కోళేకుర్తి సుదర్శన్, గోపులాపురం బసవరాజు, నగేష్‌రెడ్డి, పుల్లంపల్లి ప్రభాకర్ అభినందనలు తెలిపారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

కూడేరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జోడు లింగాల సంగమేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని అధికారులు గురువారం లెక్కించారు. మూడు నెలల్లో హుండీల ద్వారా రూ. 3,80,594 ఆదాయం వచ్చిందని దేవదాయ పర్యవేక్షణ అధికారి ఎం. వన్నూరస్వామి తెలిపారు. ఇందులో ఈఓ రమేష్‌బాబు, ఆలయ అర్చకుడు మహేష్, ఆలయ సిబ్బంది సాయినాథ్, సునీత పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారం

ఉరవకొండ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11వ వార్డు ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని స్థానిక టీడీపీ నాయకులు సుదర్శన్, హనుమంతు రెడ్డి, నవీన్ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్‌కో అధికారులు గురువారం ఆ కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి.. సమస్యను పరిష్కరించారు.


నూతన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కాలనీ వాసులు

నాడు పారిపోయి .. నేడు పాదయాత్రా..!

మాజీ ఎంపీ తలారి రంగయ్యపై ఎమ్మెల్యే అమిలినేని ధ్వజం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో నాటి మంత్రి ఉష శ్రీచరణ్‌కు భయపడి పారిపోయిన మాజీ ఎంపీ తలారి రంగయ్య .. నేడు ఆర్టీటీని అడ్డు పెట్టుకొని పాదయాత్ర పేరుతో రాజకీయాలు చేస్తుండటం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ధ్వజమెత్తారు. గురువారం కంబదూరు ప్రభుత్వాస్పత్రిలో నూతన భవనాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడారు. ఆర్డీటీ సంస్థను కాపాడుకోవాలంటే ఢిల్లీ వెళ్లి ధర్నానో.. పాదయాత్రో చేపట్టాలే గాని.. ఇక్కడ పాదయాత్ర చేయడం వృథా అని హితవుపలికారు. ఆర్డీటీని తలారి రంగయ్య, వైసీపీ నాయకులు రాజకీయస్వార్థం కోసం వాడుకొంటున్నారని, దీన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. అనంతరం కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కళ్యాణదుర్గంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● ఇన్ఫినిటీ ఛారిటబుల్ వార్షికోత్సవం

కళ్యాణదుర్గంలోని వాసవీ కళ్యాణమండపంలో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు మొదటి వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బద్దేనాయక్ ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి అనేక మందికి విద్య, వైద్యపరంగా ఆదుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఈ ట్రాస్ట్‌కు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్, డీఎస్పీ రవి బాబు,ట్రస్టు సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే గుమ్మనూరు


తిరుమల ఆలయం వద్ద ఎమ్మెల్యే, కుటుంబసభ్యులు

గుంతకల్లుటౌన్,జూన్5(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు.అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

గుంతకల్లు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలు గురువారంతో ముగిశాయి. విద్యార్థులకు 40 రోజులపాటు చిత్రలేఖనం, ఆంగ్ల వ్యాకరణం, నృత్యం, యోగాభ్యాసం, వ్యాసరచన, క్విజ్ తదితరాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కంబన్న, చిత్రకారుడు వెంకటేశ్వరరావు, అధ్యాపకులు బీ కుళ్లాయప్ప, వెంకటేశ్వరరావు, గంగరాజు, సిబ్బంది హేమలత, రాము పాల్గొన్నారు.

● తాడిపత్రి : స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవిశిక్షణా శిబిరం గురువారంతో ముగిసినట్లు లైబ్రేరియన్ రవికుమార్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు.

● బొమ్మనహాళ్: స్థానిక ఆర్డీటీ పాఠశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ఇందులో గ్రంథాలయాధికారి బాబా ప్రసాద్, ఆర్డీటీ సీఈఓ నాగరాజు విజేతలకు బహుమతులు అందించారు.

● పెద్దవడుగూరు : స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేత విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి రాము బహుమతులను అందజేశారు.

● యల్లనూరు : స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో విజేత విద్యార్థులకు లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి, ఎంఈఓ-2 పరమేశ్వర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

గోబ్యాక్ .. రంగయ్య : టీడీపీ


రోడ్డుపై బైఠాయించిన టీడీపీ శ్రేణులు

బ్రహ్మసముద్రం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సేవ్ ఆర్డీటీ పేరుతో తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ యాత్రగా మారిందంటూ టీడీపీ శ్రేణులు గురువారం నిరసన చేపట్టారు. మండలంలోని బొమ్మగానిపల్లి వద్ద గోబ్యాక్ రంగయ్య అంటూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో స్థానిక వైసీపీ నాయకులు కూడా రోడ్డుకు మరోవైపు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు భారీఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఆందోళన విరమించాలని ఇరుపార్టీల వారిని కోరారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, ఎమ్మెల్యే అమిలినేని ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులు ఆందోళన విరమించారు.

నగదు బదిలీ పథకంపై సీపీఎం నిరసన

గుత్తి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నగదు బదిలీ పథకాన్ని నిరసిస్తూ .. సీపీఎం నాయకులు, కార్యకర్తలు స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఆ పార్టీ మండల కార్యదర్శి నిర్మల ధ్వజమెత్తారు. ఈ విధానం పేరుతో పేదల కడుపుకొడుతున్నారని మండిపడ్డారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు లలితకు వినతి పత్రం అందజేశారు. ఇందులో సీపీఎం నాయకులు రామకృష్ణ, రేణుకా, మల్లేష్, మల్లికార్జున, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గుంతకల్లు, తాడిపత్రి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. గుంతకల్లు జేఎఫ్‌సీఎం కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి మంజుల ఆధ్వర్యంలో మొ క్కలు నాటారు. గుంతకల్లులో మున్సిపల్ కమిషనర్ నయీమ్అహ్మద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి.. సరోజినినాయుడు మున్సిపల్ బాలికల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటా రు. రైల్వే కాలనీలు, కార్యాలయాల వద్ద పచ్చదనాన్ని పెంచడానికి డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. రాయదుర్గంలో ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో, కేటీఎస్ డిగ్రీ కళాశాల ఆవరణం లో మొక్కలు నాటారు. ఉరవకొండలో ఎంపీడీఓ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో మేజరు పంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయాల ఆవరణాల్లో మొక్కలు నాటారు. అలాగే బెళుగుప్ప, కుందుర్పి, శెట్టూరు, బొమ్మనహాళ్, గుత్తి, గుమ్మఘట్ట, యాడికి, పెద్దవడుగూరు మండల కేంద్రాల్లోనూ ఈ కార్యక్రమాలను చేపట్టారు.

తాడిపత్రి పెన్నానది పరివాహక ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో చాలామంది చెట్లను నరికివేస్తుంటే ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. యర్రగుంటపల్లి నర్సరీ పేరుకు మాత్రమే ఉందని, అక్కడ ఏ మొక్కలూ లేవని, మొక్కలు కావాలంటే బయట నుంచి తెప్పించుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.


గుంతకల్లులో మొక్కలు నాటుతున్న అధికారులు, కౌన్సిలర్లు


తాడిపత్రిలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జేసీపీఆర్


గుమ్మఘట్ట మండలం బేలోడులో మొక్కలు నాటుతున్న కాలవ భరత్


ఉరవకొండలో..


గుత్తిలో..


యాడికిలో..


బెళుగుప్పలో ..


కుందుర్పిలో ..


శెట్టూరులో ..


బొమ్మనహాళ్‌లో ..

వేరుశనగ విత్తనకాయల పంపిణీ

కూడేరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ విత్తనకాయల పంపిణీని మండలంలో గురువారం ప్రారంభించారు. కూడేరులో నిర్వహించిన కార్యక్రమంలో ఏఓ విజయ్‌కుమార్, సర్పంచ్ లలితమ్మ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

పుట్లూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఎల్లుట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామదాసు అనారోగ్యంతో గురువారం మరణించాడు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

● నేడు ఎమ్మెల్యే రాక : పుట్లూరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులకు శుక్రవారం నిర్వహించే భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొంటున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ బాలరంగయ్య తెలిపారు.

8న కమిటీ ప్రమాణ స్వీకారం

రాయదుర్గంరూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డ్‌లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారు. కమిటీ అధ్యక్షులుగా హనుమంతరెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేస్తారు.